ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తాం

మల్కాజిగిరి డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 20: జనసాంద్రతకు తగిన విధంగా ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్‌లో జరుగుతున్న డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, రాముయాదవ్, జ్ఞానేశ్వర్, ప్రదీప్, యాకుబ్ రెడ్డి, ఇంతియాజ్, నాని, యాదగిరి, వాసు, నాగేష్, ఈశ్వర్, సులోచన, ప్రద్మ, మల్లిక, ఫయాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరికొయ్యలను కాల్చవద్దు

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో ఎంప బానిత్

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 20: వరిపంటను కోసిన తర్వాత వరి కొయ్యకాళ్లను కాల్చటం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని మండల వ్యవసాయాధికారి ఎం .ఏ.బాసిత్ రైతులకు సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్‌లోని రైతు వేదికలో పర్యావరణ పరిరక్షణపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వరికొయ్యకాళ్లను కాల్చటం వల్ల భూమి పోషకాలకునష్టం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రైతులు పాల్గొన్నారు.

మద్యానికి తల్లి డబ్బులు ఇవ్వలేదని ఆత్మహత్య

మల్కాజిగిరి, నవంబర్ 20: మద్యానికి తల్లి డబ్బులు ఇవ్వలేదని కొడుకు ఆత్మహత్య చేసుకున్న ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకాం.. మచ్చ బొల్లారం గోపాల్‌నగర్‌కు చెందిన పుత్తడి శేఖర్(38) డ్రైవింగ్ చేస్తుంటాడు. ఇతనికి భార్య మీనా ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మద్యానికి బానిసైన శేఖర్ తాగడానికి తల్లిని డబ్బులు ఇవ్వమని అడిగాడు. అయితే తల్లి డబ్బులు నాదగ్గర లేవని చెప్పింది. కోపంతో ఇంట్లోకి వెళ్లి గడియ పెట్టుకుని తాడుతో ఉరేకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

డివిజన్‌లో జోనల్ కమిషనర్ పర్యటన

కాప్రా డివిజన్‌లో పర్యటిస్తున్న జడ్సీ హేమంత్ కేశవ్ పాటిల్ తదితరులు

కాప్రా, నవంబర్ 20: డివిజన్‌లో పరిధిలో జీహెచ్ఎంసీ ఎల్‌బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సాయిబాబానగర్, గోపాల్‌రెడ్డినగర్, ఎల్లారెడ్డిగూడ, యాదవబస్తీ, మల్లికార్జుననగర్, రాజీవ్ ఎంక్లేవ్, శ్రీయుగ ఎంక్లేవ్ తదితర కాలనీల్లో పర్యటించి ఆయా ప్రాంతాల్లో నెలకొన్న రోడ్లు, పార్కుల దుస్థితిని పరిశీలించారు. ఆయా కాలనీల్లో సీసీ రోడ్లను, పార్కులను అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజు జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. కాలనీల్లో రోడ్లు, పార్కులను అభివృద్ధి చేసేందుకు రూ.రెండు కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను జోనల్ కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, ఇంజినీరింగ్ విభాగం ఈఈ నాగేందర్, డీఈఈ బాలకృష్ణ, ఏఈ సూరజ్, స్టార్మ్‌వాటర్ మేనేజ్‌మెంట్ డీఈఈ ప్రశాంత్, శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

నేరేడ్‌మెట్ నవంబర్ 20: మల్కాజిగిరి నియోజకవర్గంలోని వినాయకనగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి బుధవారం ఎంపీ ఈటల రాజేందర్‌ను తన నివాసంలో స్థానికులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ మేరకు డివిజన్‌లో ప్రధానమైన సమస్యలు రైల్వేగేట్, హిందూ శ్మశానవాటిక, వైకుంఠధామం, సీసీటీవీలు తదితర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అందులో పేర్కొన్నారు. అందుకు ఎంపీ ఈటెల సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన భారతీయ కిసాన్ సంఘ్

మేడ్చల్ రూరల్: జెనెజిట్ మోడిఫైడ్ (జీఎం) విత్తనాలతో రైతులకు ఏర్పడే దుష్ప్ర బాల గురించి వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలని కోరుతూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, సభ్యులు, జిల్లా, మండల స్థాయి రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ సేవలు అభినందనీయం

జవహర్‌నగర్: విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ, వారిని సమాజంలో ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ సేవలు అభినందనీయమని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఫీడింగ్ ఇండియా వారి సహకారంతో జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని శారదా ఎడ్యుకేషన్ సొసైటీ విద్యార్థులకు సుస్థిర అభివృద్ధికి విద్యార్థి పోషితకత అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి, మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, కార్పొరేటర్లు లావణ్యసతీష్‌గౌడ్, నవీన్‌కుమార్, బీజేపీ నాయకులు మహేందర్‌యాదవ్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫార్మా ఉత్పత్తుల్లో భారతదేశం అగ్ర స్థానం

కేజీఆర్ కళాశాలలో మాట్లాడుతున్న చైర్మన్ డాక్టర్ కె.గోవిందరెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 20: ఫార్మా ఉత్పత్తుల్లో భారతదేశం అగ్ర స్థానంలో ఉన్నదని సీరో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.రాంపల్లి కేజీఆర్ కళాశాలలో బుధవారం ఫార్మసీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ కె.గోవిందరెడ్డి అధ్యక్ష తన నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పరిశోధన రంగాల్లో అపరిమిత ఉద్యోగ అవకాశాలున్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయకుమార్, ఎస్ఐ హరిప్రసాద్, అధ్యాపకులు శిల్పిక, నాగరాజు. సింధూజ, రాధిక, సుసాన్ తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లలో ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

మల్కాజిగిరి, నవంబర్ 20: హోటల్, బేకరీలపై ఫుడ్‌సేఫ్టీ అధికారుల బుధవారం తనిఖీలు చేసి కేసులు నమోదు చేసిన సంఘటన మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో జరిగింది. అధికారుల కథనం ప్రకారం.. ఆనంద్‌బాగ్‌లోని మురుగణ్‌హోటల్, కాకతీయనగర్‌లోని తిరుమల బేకరీల్లో గ్రేటర్ మున్సిపల్ ఫుడ్ సేఫ్ట్ అధికారులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో పారిశుధ్య లోపాలు గుర్తించి కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

గీతామందిర్ ఆలయంలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఇన్‌స్పెక్టర్ పరశురాం తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 20: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం అన్నారు. ఘట్‌కేసర్ పట్టణం బాలాజీనగర్‌లోని గీతామందిర్ ఆలయంలో ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై ప్రభాకర్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ..

ఉప్పల్: నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సింగం చెరువు తండాలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. బుధవారం నాచా రం పోలీసులు సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మైబెల్లి, సిబ్బంది, కాలనీ అధ్యక్షుడు పీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ

మేడ్చల్, నవంబరు 20: ర్యాగింగ్ విష సంస్కృతికి దూరంగా ఉండాలని సీఐ సత్య నారాయణ విద్యార్థులకు సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ మెడికల్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్లను ర్యాగింగ్ చేయడం వల్ల ఎన్నో అనర్థాలను జరుగుతున్నాయన్నారు. కొంత మంది చదువుకు దూరమైతే, మరికొంత మంది తనువు చాలించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని, కఠిన శిక్షలు అనుభవించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోపాల్ రెడ్డి,డీన్ వెంకటరమణయ్య, సీఈవో అభినవ్ రెడ్డి, డైరెక్టర్ ఆలీబేగ్, పీఆర్‌వో దుర్గా ప్రసాద్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

23న ఉపాధ్యాయుల ధర్నా

శామీర్‌పేట, నవంబర్ 20: ఈనెల 20న తలపెట్టిన ధర్నాను 23కు వాయిదా వేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు వెంకటేశ్వర్లు, జయసింహారెడ్డి, విఠల్, రాజ్‌కుమార్, బ్రహ్మచారి బుధవారం ప్రకటన విడుదల చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉపాధ్యాయ బదిలీల్లో జరిగిన అవకతవకలపై ఈనెల 20న తల పెట్టిన ధర్నాను ఈ నెల 23కు వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. రేపు స్పౌజ్‌కు సంబంధించిన అవకతవకలపై కోర్టు ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ధర్నాను వాయిదా వేయాలని డీఈవో సంఘాల కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని గమనించి ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

రాజీవ్‌గాంధీ నగర్‌లో డ్రైనేజీ నిర్మాణపనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్

మల్కాజిగిరి, నవంబర్ 20: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ అన్నారు. బుధవారం రూ.4లక్షలతో రాజీవ్‌గాంధీ నగర్‌లో డ్రైనేజీ నిర్మాణపనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అజయ్, రాజేష్, నాని, రవి, చారి పాల్గొన్నారు.

వైకుంఠధామానికి నిధులు మంజూరు

కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న కమిటీ ప్రతినిధులు

ఉప్పల్, నవంబర్ 20: చిలుకానగర్ డివిజన్‌లోని కురుమ వైకుంఠధామం అభివృద్ధికి రూ.20 లక్షలు కేటాయించినందుకు కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌ను బుధవారం కురుమ కమిటీ సభ్యులు జన్ని రఘు, రాష్ట్ర కార్యదర్శి గొరిగె మల్లేష్, చిందం వెంకటేష్, బర్ల కృష్ణ, కొండ్రు హనుమంతు, శాగ పెంటయ్య, ఐలేష్, నేతలు వీబీ.నరసింహ, శ్రీనివాస్, రమేష్, నర్సింగ్ రావు, శ్యాం ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

పథకాలపై కళాబృందాల ప్రచారం

మేడ్చల్‌కలెక్టరేట్, నవంబర్ 20: ప్రజాపాలన విజయోత్సవాలు-2024లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని బండ్లగూడ, హరిదాస్‌పల్లి, చీర్యాల్, బాలానగర్, ఫిరోజ్‌గూడ, తదితర ప్రాంతాల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు ప్రజా పాలన కళాయాత్రను నిర్వహించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను పాటలతో ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.

మాజీ మంత్రిని కలిసిన పోచారం కౌన్సిలర్

ఘట్‌కేసర్,నవంబర్20:మాజీ మంత్రి హరీశ్‌రావును బుధవారం పోచారం మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోచా రం అభివృద్ధి, మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ అభివృద్ధి విషయంలో చర్చించినట్లు పేర్కొన్నారు.

శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శన డీజీపీ

శామీర్‌పేట, నవంబరు 20: శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌ను బుధవారం రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ భవనం, పరిసరాలను పరిశీలించారు.పోలీస్‌స్టేషన్ ఆవరణలో పచ్చదనం నిర్వహణకు చూపిస్తున్న ప్రత్యేకశ్రద్ధను అభినందించారు. ఈ సందర్శనలో మేడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి, ఏసీపీ పేట్‌బషీరాబాద్ శ్రీరాములు, సీఐ శ్రీనాథ్, ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐ హనుమాన్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

కీసరగుట్టలో కార్తీక పూజలు

కీసరగుట్టలో స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేస్తున్న ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ

ఉప్పల్: అన్నప్రసాద వితరణ చేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

కీసరగుట్టలోని ఆలయ ప్రాంగణం ఎదుట కార్తీక దీపాలను వెలిగిస్తున్న వేదపండితుడు,భక్తులు

కీసర, నవంబర్ 20: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామికి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. శివ భక్తులు స్వామివారికి గర్భాలయంలో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగ లింగంశర్మ, ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో..

ఉప్పల్: ఉప్పల్‌లోని శివశంకర మహామ్మాయి ఆలయంలో కార్తికమాస వనభోజనాలు సందర్భంగా బుధ వారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానంచేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు బలవంత చారి, రాజగోపాలచారి, శ్రీనివాస్, శ్రీధర్, రాజమల్లేష్, కృష్ణ, శ్రీనివాస్‌శర్మ, లక్ష్మణ్, రాజు, సతీష్‌కుమార్, నాగరాజు, దశరథ, కృష్ణారెడ్డి, జగన్నాథ్, అనిల్‌రెడ్డి, రాంప్రకాశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మల్కాజిగిరి, నవంబర్ 20: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై గణేష్ కథనం ప్రకారం.. మౌలాలి రైల్వే పాత క్వార్టర్స్‌లో ఉంటున్న సోని, విక్రమ్ భార్యాభర్తలు. ఈనెల17న ఇద్దరి మధ్య జరిగిన గొడవలో సోనిగా తీవ్రగాయాలపాలైంది. వెంటనే సోనిని చికిత్స కోసం 108అంబులెన్స్‌లో గాంధీ దవాఖానకు తరలించి భర్త విక్రమ్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. సోని చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ..

చర్లపల్లి: చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందిన ఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మర్రిగూడలో నివాసముండే గొర్రెమ్ముచు ఉషారాణి(41) చర్లపల్లిలోని గణేశ్ కమాన్ బస్టాప్ వద్ద నిలబడి ఉండగా అతివేగంగా బైక్‌పై వచ్చిన చంద్రశేఖర్, ఉషారాణి ఢీకొట్టడంతో ఆమెకు తీవ్రగాయాలైయ్యాయి. వెంటనే వాహనదారులు, స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించి మెరుగైన వైద్యం కోసం ఈసీఐఎల్ చౌరస్తాలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ ఉషారాణి బుధవారం మృతి చెందిన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, నవంబర్ 20: విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని హబ్సిగూడ స్టీట్ నం 1, 2, హరిజనబస్తీ, హబ్సిగూడ ప్రధాన రహదారి, ఎస్ఆర్ కాంప్లెక్స్, పీఅండ్‌టీకాలనీ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు,రామంతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని శారదనగర్, న్యూగోఖలేనగర్, ఓల్డ్ రామంతాపూర్, ఏడీఆర్ఎంలేన్, శివాలయం, రామంతాపూర్ ప్రధానరహదారి, హెచ్‌పీఎస్ స్కూల్ ప్రాంతాల్లో ఉదయం10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు,ఉప్పల్ పరిధిలోని సత్యనగర్, శాంతినగర్, ట్రైకలర్ అపార్ట్‌మెంట్స్, అదిత్య దవాఖాన లేన్, నల్ల పోచమ్మ టెంపుల్ లేన్, వెంకటేశ్వర కాలనీ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ ఉండదని ఉప్పల్ భగాయత్ ఏఈ బి.కిరణ్‌కుమార్‌రెడ్డి, హబ్సిగూడ ఏఈ వి.గణేష్ ,రామంతాపూర్ ఏఈ కె. లావణ్య తెలిపారు.

నారపల్లిలో...

ఘట్‌కేసర్:పోచారం మున్సిపాలిటీ నారపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోచారం గ్రామం, అన్నానగర్,డాక్టర్స్ కాలనీ,శివాలయం, శరన్య హిల్స్,సూర్య డవలపర్స్,ఇన్ఫోసెస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్ కుమార్ తెలిపారు.

యువత స్వయం ఉపాధితో లాభాలు గడించాలి

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పావని, పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ పరశురాం

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 20: యువత స్వయం ఉపాధిని ఎంచుకుని లాభాలు గడించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో బుధవారం జరిగిన మొబైల్ షాప్ అసోసియేషన్ వార్షికోత్సవ సమావేశంలో చైర్‌పర్సన్ పావనీ, ఇన్‌స్పెక్టర్ పరశురాంలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంత మంది నకిలీ ఫోన్లు విక్రయిస్తు సామాన్యులను మోసం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌స్పెక్టర్ పరశురాం మాట్లాడుతు మొబైల్ షాపుల యజమానులు దొంగిలించిన ఫోన్లు అమ్మేందుకు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఫోన్లు విక్రయిస్తే వారి నుంచి ఆధార్ కార్డు తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ అంజనేయులు గౌడ్, నాయకులు సంజీవరెడ్డి, సిరాజ్, కృపానిధి, విజయ్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

బోడుప్పల్, నవంబర్20: రాష్ట్రంలోనే బోడుప్పల్ కార్పొరేషన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ పేర్కొన్నారు.

బుధవారం నగరపరిధిలోని 28వ డివిజన్‌లో రూ 20లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు,రూ.20లక్షల నిధులతో సుభాష్‌నగర్‌లో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు ఆయన టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ స్రవంతికిషోర్‌గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కార్పొరేటర్ నర్సింహ, స్థానిక నాయకులు యాదగిరి, ఉపేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల్లో పాల్గొన్న మేయర్ అజయ్‌యాదవ్ తదితరులు

నూతన కార్యవర్గం ఎన్నిక

కుషాయిగూడ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు

చర్లపల్లి, నవంబర్ 20: చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా నాగిళ్ల బాల్‌రెడ్డి, మొగిలి రాఘవరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కార్యనిర్వాహ ణాధికారులు రామచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, పి.వెంకట్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఉపాధ్యక్షులుగా బిలకంటి వెంకటనర్సింహారెడ్డి, బుచ్చన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సామ వెంకట్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా రవిపల్లి రవీందర్‌రెడ్డి, కోశాధికారి రావుల రామిరెడ్డిలు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల బాల్‌రెడ్డి, మొగిలి రాఘవరెడ్డిలు మాట్లాడుతూ రెడ్డేల పేద రెడ్డిలకు ఆర్థికంగా అండగా ఉంటామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రెడ్డిలు పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ పోలీసులు

శారీరక దృఢత్వంతో ఉండాలి

జవహర్‌నగర్, నవంబర్ 20: సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్ పోలీసులు శారీరక దృఢత్వంతో ఉండాలని సీఆర్‌పీఎఫ్ డీఐజీపీ అనిల్‌మింజ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని పీఆర్‌పీఎఫ్ క్యాంపస్‌లో వార్షిక క్రీడా కార్యక్రమంలో భాగంగా ఇంటర్ సెక్టార్ క్రాస్ కంట్రి రేస్-2024 పోటీలు ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఐజీపీ అనిల్‌మింజ్ హాజరై మాట్లాడారు.దేశంలోని సీఆర్‌పీఎఫ్ 23సెక్టార్ జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. రేసులో మొదటి స్థానంలో మధ్యప్రదేశ్ సెక్టర్ మోహన్ సింగ్ 130 బెటాలియన్(సెంట్రల్ సెక్టార్), ద్వితీయస్థానంలో హరే కృష్ణ (శ్రీనగర్ సెక్టార్), మూడో స్థానం దినేష్ 218 బెటాలియన్(శ్రీనగర్ సెక్టార్)కు సంబంధించిన పోలీసులు బహుమతులు అందుకున్నారు. అనంతరం రేసులో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ పోలీసులు, సిబ్బంది ఉన్నారు.

PUBLIC NOTICE

All the general public hereby informed that my client Pokala Baswaraj Son of Pokala Veerana age : 64, Occ : Business Residing at H.no. 3-3, Shivalayam Rd kadthal Ranga Reddy dist - 509358 is entering into Agreement of sale.
With pertaining to a Open Plot located in Athvelli Sri Ragvendra Nagar colony Medchal Malkajgiri, Secunderbad-500010- by virtue of Sale Deed of late B.Bshwant Rao S/o late Babu Rao Age about 82, Occ: Business R/o Resala Bazar Bolarum Secunderabad entering a Agreement of Sale with his Sole daughter as his legal heir of her father property for the vide doc no 414 of 1987 registered at the office of the Sub-registrar Ranga Reddy Dt 26-05-1987 a Open plot.
All or any person(s) any legal heirs of B.Bshwant Rao S/o late Babu Rao claiming an interest in the Schedule Property or any part thereof by any manner i.e., sale, gift, lease, inheritance, exchange, mortgage, charge, lien, trust, possession, easement, attachment or otherwise howsoever are hereby required to bring it to the notice of undersigned with all the documentary proofs at my office T.Niteen Advocate situated at Shop no 5 Pulla Palli Balaiah Complex Beside Mee- Seva Vinayak Nagar Neredmet Ph 9246247819, within five (7) days from the date hereof, failing which my client will proceed to complete the Mutation, without any reference to such claim and the same, if any, shall be considered as waived.
SCHEDULE PROPERTY
Open Plot no 256 Sy no 245, 268, 269, 270, 271, 272, & 273, in site area admeasuring 266 square yards, vide doc no 414 of 1987 registered at the office of the Sub-registrar Ranga Reddy Dt 26-05-1987., Telangana. scheduled as under:
Boundaries:
NORTH : 33ft Road, SOUTH: Plot no 226, EAST : Plot no 257, WEST : Plot no 255
T. NITEEN (ADVOCATE)
LLB., LLM., (IPR), (IPM)
Plot No.5, Pullapalli Balaiah Complex, Vinayak Nagar, Neredmet, Secunderabad.
Ph:9246247819